వైభవంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి సన్నిధిలో వైభవంగా ఆర్జిత సేవలు జరిగాయి. వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు తులసి దళాలతో అత్యంత వైభవంగా స్వర్ణ తులసీదళార్చన, నిత్య కళ్యాణం ఆర్జిత సేవలు జరిగాయి. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ తులసీదళార్చన, నిత్య కళ్యాణం సేవలు వైభవంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో పాల్గొన్న ఉభయ దాతలకు వేద ఆశీర్వాదం, శేష వస్త్రాలు అందజేసి, పెరుమాళ్ అంతరాలయ దర్శనాలు అధికారులు కల్పించారు.

డీఈవో కార్యాలయం వద్ద ఎంటిఎస్ ఉపాధ్యాయుల ఆందోళనలు

విశాలాంధ్ర-విశాఖ సిటీ : జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఆదివారం ఎంటిఎస్ ఉపాధ్యాయులు ఆందోళనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేయడంపట్ల డీఈఓ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసనలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు అందరినీ ఏజెన్సీకి బదిలీ చేయడం దారుణమన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాటలు కూడా అధికారులు భేఖాతరు చేసి నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విద్యాశాఖ మంత్రి ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. క్లస్టర్ పోస్టులు భర్తీ చేయాలని, మా డిమాండ్లు పరిష్కరించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మా డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జివిఎంసిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర-విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 జూన్ 23వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యుసిడి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జూన్ 23వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

విశాఖ ఎడిషన్ కార్యాలయంలో విశాలాంధ్ర వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఆనందపురం : విశాలాంధ్ర 73వ వార్షికోత్సవ వేడుకలు మారికవలస ఎడిషన్ కార్యాలయంలో సిపిఐ మధురవాడ పార్టీ కార్యదర్శి వంద్రాని సత్యనారాయణ, ఎడిషన్ మేనేజర్ సనపల నరసింహులు, విశాఖ జిల్లా బ్యూరో వి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిషన్ మేనేజర్ సనపల నరసింహులు మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రజల గొంతుకగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేసి పరిష్కారం దిశగా ఆలోచింపజేసే పత్రిక విశాలాంధ్ర పత్రిక అని నేటికీ 73 వసంతాలు పూర్తిచేసుకుని 74వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విశాలాంధ్ర పత్రిక సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో కూడా పత్రిక ఆగకుండా నిరంతరం పనిచేసే పత్రిక మన విశాలాంధ్ర పత్రిక అని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ఎడిషన్ కార్యాలయంలో మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర మారికవలస సబ్ ఎడిటర్లు పి.భానుప్రతాప్, శివప్రసాద్, సంధ్య, అడ్మిన్ స్టాఫ్ గంగాధర్, భీమిలి నియోజవర్గం ఇంచార్జ్ రౌతు నాగరాజు, రిపోర్టర్లు వినోద్, శ్యామలరావు, రామ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాట యోధుడు పల్లా సింహాచలం

సంతాప సభలో నివాళులర్పించిన ప్రముఖులు

విశాలాంధ్ర-గాజువాక : నగరంలో పేదలకు నివాసం ఏర్పాటు చేసేందుకు నగరం నది ఒడ్డున కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలాలను పేదలకు ఇచ్చేంతవరకు అలుపెరగని పోరాటం చేసిన పల్లా సింహాచలం పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఆదివారం గాజువాక సమీపంలోని యాదవ జగ్గరాజుపేట పల్లా ఎస్టేట్‌లో పల్లా సింహాచలం సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా పల్లా సింహాచలం చిత్రపటానికి పల్లా సింహాచలం తనయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, పలువురు ఎమ్మెల్యేలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యనపాత్రుడు మాట్లాడుతూ పల్లా సింహాచలం మృతి తీరని లోటు అని, ఆయనను ప్రతీఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. హిందుస్థాన్ షిప్‌యార్డులో కార్మిక నేతగా, విశాఖ 2 ఎమ్మెల్యేగా, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడిగా ఎన్నో సేవలందించారని కొనియాడారు. పేదలకు సొంతింటి కలను కూడా నెరవేర్చిన ఏకైక నేత పల్లా సింహాచలం అన్నారు. తండ్రికి తగిన తనయుడుగా పల్లా శ్రీనివాస్ కూడా ప్రజా సమస్యలపై పోరాడి అంచలంచలుగా రాజకీయాల్లో ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా నలుమూలల నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఔదార్యం చాటుకున్న జై జవాన్ ఫౌండేషన్... రూ.6 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అనందపురం : మండలంలో ఆనందపురం గ్రామానికి చెందిన జై జవాన్ ఫౌండేషన్ సభ్యులు ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామానికీ చెందిన కొల్లి వెంకట అప్పారావు అనే యువకుడు యాక్సిడెంట్ కి గురై మెడకవర్ హాస్పిటల్‌లో జాయిన్ అవ్వగా తలకి బలమైన గాయం క్షావడం కోమాలోకి వెళ్లిపోవడం జరిగింది. హాస్పటల్‌లో చికిత్స కోసం 20 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో పేద కుటుంబం కావడంతో సహాయం కోరకు సోషల్ మీడియాలో సమాచారం అందించారు. జై జవాన్ ఫౌండేషన్ టీమ్ సోషల్ మీడియాలో పెట్టి 6000 రూపాయలు అమౌంట్ కలెక్ట్ చేసి ఈరోజు సాయంత్రం సమయంలో వారి గ్రామం లక్ష్మీపురం వెళ్లి వారికుటుంబ సభ్యులలకు నగదును అందించార్ను. కార్యక్రమంలో జై జవాన్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, సెక్రటరి ముడసల కార్తీక్, మెంబర్ మెరుగు రాము, లక్ష్మీపురం గ్రామ యాత సంఘం సొసైటీ సెక్రటరి కుప్ప రాసయ్య తదితరులు పాల్గొన్నారు.

మిలటరీ శ్రీనుకు జై వాసవి క్లబ్ ఘన సత్కారం

విశాలాంధ్ర-పెందుర్తి : జై వాసవి మేఘాద్రి గెడ్డ డైమండ్స్ క్లబ్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్ దివకల శ్రీనివాసరావును ఆదివారం ఉదయం ఘనంగా సత్కరించింది. క్లబ్బు ప్రారంభించి నెల రోజులు పూర్తి అయిన సందర్భంగా తన సేవా కార్యక్రమాలలో భాగంగా మిలటరీ శ్రీనును ఘనంగా సత్కరించడంతో పాటు స్వయం ఉపాధి పొందుతున్న కొంతమందికి ఉపాధి పనిముట్లు అందజేశారు. క్లబ్ ప్రెసిడెంట్ పసుమర్తి రాజు, సెక్రెటరీ శివ్వా సతీష్ కుమార్ , ట్రెజరర్ చెరుకు రాంసాగర్, వైస్ ప్రెసిడెంట్ ఓబుల్ శెట్టి సీతారామయ్య శ్రీ వాసవి క్లబ్ మేఘాద్రి గెడ్డకు సంబంధించిన సభ్యులు కార్యక్రమంలో పాల్గొని జై వాసవి క్లబ్ సమాజానికి అందిస్తున్న సేవలను ప్రస్తుతించారు. స్థానిక పెద్దలు వుడా త్రినాధ్ ఆర్సి శైలజ, ఆర్ఎస్ రమణి, జెడ్ సి తమ్మన పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ బాక్సైట్ జోలికి పోవద్దు

కూటమి సర్కారుకు విదసం హెచ్చరిక

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : ఉమ్మడి విశాఖ జిల్లా మన్యంలో బాక్సైట్ తవ్వకాల్లో ఆదివాసి యువతకు ఉపాధి ఎలా కల్పించ వచ్చో బాక్సైట్ సుద్ధి జరుగుతున్న ఒరిస్సా వెళ్ళి అధ్యయనం చేయాలని ప్రభుత్వం అధికారులను పురమాయించినట్టు ఓ రోజు పత్రికల్లో వచ్చిన వార్తలు ఆదివాసీల్లో ఆందోళన రేకెత్తించింది అని, కూటమి ప్రభుత్వం బాక్సైట్ జోలికి వెళితే ఆదివాసీల్లో మళ్లీ అలజడి తప్పదని విదసం (విస్తృత దళిత సంఘాల ఐక్యవేదిక) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు హెచ్చరించారు. ఈమేరకు వెంకట రావు ఒక ప్రకటనలో విడుదల చేశారు.ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. ఉమ్మడి విశాఖ జిల్లా మన్యంలో చింతపల్లి, అనంతగిరి, అరకు మండలాల్లో బాక్సైట్ తవ్వకాలు, మాకవరపు పాలెంలో అల్యూమినియం తయారీ పరిశ్రమ ఏర్పాటుకు అన్ రాక్ కంపెనీ ఏర్పాటుకు 2007 కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు పై మన్యంలో ఎగిసిన ఉద్యమం, దానికి మద్దతుగా సీపీఐ నేత జేవి సత్యనారాయణమూర్తి, టీడీపీ నేత చింతకాయల అజయ్ బాక్సైట్ నుండి విశాఖకు జరిపిన పాదయాత్రలు , తదుపరి టీడీపీ 2015 లో బాక్సైట్ తవ్వకాలకు ఏపి ఎన్ ఎమ్ డి సి కి 30 ఏళ్లకు లీజుకు మంజూరు చేసిన జీ ఓ 97 పై జరిగిన పోరాటాలు, టీడీపీ ఎమ్మెల్యే లు సివేరి సోము, కిడారీ లను నక్సలైట్లు కాల్చి చంపడం బాక్సైట్ పై మన కళ్ళ ముందున్న చేదు అనుభవాలను మర్చిపోకూడని గుర్తు చేశారు.. అంతేకాదు 2019 లో జగన్ ప్రభుత్వం బాక్సైట్ తవ్వకాలను రద్దు చేస్తూ గతంలో మీరిచ్చిన జీ ఓ 97 ను రద్దు చేసిన విషయం ప్రజలు గమనిస్తారని మీరు మళ్ళీ బాక్సైట్ జోలికి వెళితే ఎంతమాత్రం ప్రజామోదం కాదని స్పష్టం చేసారు. ఒరిస్సాలో బాక్సైట్ తవ్వకాలు కారణంగా అక్కడ ప్రజల అడివి పై సహజ జీవన హక్కు, నివాసాలు , బతుదేరువు కోల్పోయి, తాగునీరు రంగుమారి కలుషితమై రోగి స్టూలు అయిన చరిత్ర మన కళ్ళముందు ఉండగా మళ్ళీ కూటమి సర్కారు కేంద్రం అడిగిందని బాక్సైట్ జోలికి వెళితే తేనె తుట్టను కదిలించి నట్టే నని వెంకటరావు హెచ్చరించారు.

ఘనంగా శ్రీపంచముఖి గాయత్రి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు చిన్నముషిడివాడ పరిధిలో గల శ్రమశక్తి నగర్,ఆరవ లేఔట్‌లోగల శ్రీ పంచముఖ గాయత్రీ దేవి టెంపుల్ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. వందలాది మీద భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మూర్తి, శంకర ప్రసాద్, చిన్నాజీ, జనార్ధన్‌రావు, టీ.గజపతిరావు, కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

38వ వార్డు వైసీపీ అధ్యక్షుడు గురజాపు రవికి అభినందనలు

- చేపల నూకరాజు ఆధ్వర్యంలో చీరలు, నిత్యవసరాలు పంపిణీ
- సత్కరించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : చేపల నూకరాజు ఆధ్వర్యంలో వైయస్సార్సీపి 38వ వార్డు అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన గురజాపు రవి అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై గురజాపు రవినీ సత్కరించారు. ముందుగా వాసుపల్లికి ఘన స్వాగతం పలికి సాలువా కప్పి సన్మానించారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ చేతులమీదగా పేదలకు నిత్యవసర సరుకులు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ పేదల పక్షపాతి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం త్వరలో సరికొత్తగా అవతరించబోతుందన్నారు. ప్రజల ఆశీస్సులతో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తారని వాసుపల్లి వెల్లడించారు. గురజాపు రవిపై ఆదరభిమానాలు చూపిస్తున్న స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంచి సేవా కార్యక్రమం నిర్వహించిన చేపల నూకరాజును వాసుపల్లి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ 38వ వార్డు యూత్ అధ్యక్షుడు చేపల నూకరాజు, వైసీపీ సీనియర్ నేత పాటోజు ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు సారిపల్లి అరుణ, వైసీపీ యూత్ లందా నూకరాజు, అర్జున్ ప్రసాద్, 39వ అధ్యక్షులు ముజీబ్ ఖాన్, చొడిపల్లి ధనరాజు, సాగర్, ఆకుల శ్యామ్, రామరాజు, అయ్యప్ప, కొసర కిరణ్, కొసరు సురేష్, అన్మోల్, పట్నాల సతీష్, పాటోజి నాని, చేపల ప్రసాద్, దూడ అప్పలరాజు, జుత్తాడ సురేష్, గొరస నానాజీ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ తూర్పు నావికాదళంలోకి ఐఎన్ఎస్ నీలగిరి

ముంబైలో తయారైన 17ఎ స్టెల్త్ ఫ్రిగేట్‌లో మొదటి యుద్ధ నౌక ఐ.ఎన్.ఎస్ నీలగిరి వచ్చేసింది. ఇది శత్రురాడర్లకు చిక్కకుండా పనిచేసే సామర్థ్యం కలిగింది.

ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం...

విశాలాంధ్ర-విశాఖ సిటీ : విశాఖపట్నం పాత నగరంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో గల ఆర్యవైశ్య యువజన సంఘం 2025–26 సంవత్సరమునకు గాను ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం సాయంత్రం సంఘం భవనం (వాసవి భవన్)లో ఘనంగా జరిగింది. ఇటీవల 2025-26 సంవత్సరానికి గాను జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నేతి శ్రీనివాసరావు, కార్యదర్శిగా కట్టమూరి సూర్యనారాయణ, కోశాధికారిగా దుర్గా నూకేశ్వరరావు, గుండా శ్రీనివాస్ (వర్తక విభాగం) కొల్లూరు సోమేశ్వరరావు (ఉద్యోగ విభాగం) శ్రీమతి దుర్గా శాంతి (మహిళా విభాగం) వైస్ ప్రసిడెంట్స్ గానుబీ జాయింట్ సెక్రటరీలు గా కొత్తా అరుణకుమార్ (వర్తక విభాగం), కల్లూరి సత్తిబాబు (ఉద్యోగ వాభాగం) మరియు శ్రీమతి వంకాయల సృజన (మహిళా విభాగం) మరియు కార్యవర్గ సభ్యులుగా వర్తక విభాగం నుండి 20 మంది, ఉద్యోగ విభాగం నుండి 16 మంది, మహిళావిభాగం నుండి ఆరుగురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎ.వి.ఎస్.ఎన్. గుప్త, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు మాట్లాడుతూ 1973లో విశాఖపట్నంలో స్థాపించిన ఆర్యవైశ్య యువజన సంఘం ఆర్యవైశ్యుల అభ్యున్నతికి, పేద వైశ్య విద్యార్థులకు ఉచిత స్కాలర్షిప్స్ అందించాలని మరియు అన్నివిధాల చేయూత నివ్వాలని, సమాజంలో వివిధ వర్గాలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో స్థాపించిన నాటి నుండి నేటి వరకు అదే స్పూర్తితో పనిచేస్తున్నందులకు అభినందనలు తెలిపారు. ఈ సంఘం వారు ప్రతీ సంవత్సరం నిర్వహించే వధూవరుల పరిచయ సభ, పేద విద్యార్థులకు ఇస్తున్న ఉచిత స్కాలర్షిప్స్ వంటి కార్యక్రమాలు పేద మరియు మధ్య తరగతి ఆర్యవైశ్యులకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందన్నారు. నూతనంగా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన నేతి శ్రీనివాస రావు మాట్లాడుతూ సుమారు 52 సంవత్సరాల క్రితం ఆర్యవైశ్య కుల పెద్దలు ఏ ఉద్దేశ్యంతో సంఘాన్ని స్థాపించారో ఆఉద్దేశం మరింత ముందుకు తీసుకెళ్లాలనే భావనతో కార్యవర్గ సభ్యుల సలహాలు, సహకారంతో సంఘ పురోభివృద్ధికి శాయిశక్తుల పాటు పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

మహిళ చదరంగం పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-పెందుర్తి : జిల్లా ఉమెన్ చెస్ చాంపియన్షిప్ -2025 సెలక్షన్స్ శ్రీ కశ్యప్ జూనియర్ కాలేజ్ వేదికగా, ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ తరుపున చైతన్య చెస్ అకాడమీ నిర్వహించినట్లు ఆ సంస్థ ప్రతినిధి డాక్టర్ బాబురావు తెలియజేశారు. ఈ పోటీలను జిల్లా కన్స్యూమర్ ఫోరం జడ్జి డాక్టర్ జి తనూజ రెడ్డి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో 63 మంది పాల్గొనగా, గెలిచిన మొదటి నలుగురు క్రీడాకారులుఎన్టీఆర్ జిల్లాలో జరిగే రాష్ట్ర విమెన్ ఛాంపియన్షిప్-2025 పాల్గొంటారని చెప్పారు. పోటీలలో హేమీషా 5.5పాయింట్లతో 600 క్యాష్ ప్రైజ్‌తో మొదటి స్థానం, కుమారి ప్రసాద్ 5.5 పాయింట్లతో 500 క్యాష్ ప్రైస్‌తో రెండవ స్థానం, బాండవి తోట 400 క్యాష్ ప్రైస్ మూడవ స్థానం, దివ్యదర్శని మోయిదా 300 క్యాష్ ప్రైస్‌తో నాలుగవ స్థానం గెలుచుకున్నారని బాబురావు తెలియజేశారు. విజేతలకు అతిథుల చేతులు మీదుగా క్యాష్ ప్రైస్, ట్రోఫీలు సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ జడ్జ్ జి.తనుజారెడ్డి, శ్రీ కశ్యప్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి డైరెక్టర్ శ్రీకాంత్, సిఏఓ ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ మణికంఠ సెక్రెటరీ ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ డైరెక్టర్ చైతన్య, చెస్ అకాడమీ ఆర్బిటర్స్ ఎం వి ఎస్ ప్రసాద్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు గిన్నిస్ రికార్డ్

- హామీలపై చిత్తశుద్ధి లేదు
- యోగాంధ్ర పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం
- మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర-విశాఖ సిటీ : ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబుకి గిన్నిష్ రికార్డు ఇవ్వవచ్చని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఆదివారం వైసీపీ నగర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదన్నారు. ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట "యువత పోరు " కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. పాలనలో విఫలమై ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజల దృష్టిని మరల్చడానికి యోగ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారని విమర్శించారు. రాష్ట్రంలో యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగభృతి అంటు వాగ్దానాలు చేసి, విస్మరించిన చంద్రబాబు మోసాన్ని ప్రశ్నిస్తూ అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా కలెక్టరేట్ వద్ద నిరసనలు తెలుపుతూ తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ యువత పోరు

- జిల్లా కలెక్టరేట్‌ల ముందు శాంతియుత నిరసనలు
- కలెక్టర్‌లకు డిమాండ్ పత్రాల సమర్పణ..
- నిలదీసిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్...

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : రాష్ట్రంలో యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగభృతి అంటు వాగ్దానాలు చేసి, విస్మరించిన చంద్రబాబు మోసాన్ని ప్రశ్నిస్తూ నేడు (సోమవారం అంటే ఈనెల 23వ తేదీన) రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. వైయస్ఆర్‌సీపీ విశాఖ నగర పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద శాంతియుతంగా నిరసనలు తెలిపి, తమ డిమాండ్ పత్రాలను కలెక్టర్‌లకు అందచేస్తారని తెలిపారు. ఏడాది కాలంగా నిరుద్యోగభృతి అమలు చేయకుండా, మరోవైపు కొత్త ఉద్యోగాల భర్తీని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వ మెడలు వంచి నిరుద్యోగులకు న్యాయం చేసే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే. రాష్ట్రంలో కోటికి పైచిలుకు నిరుద్యోగులు ఉన్నారు. అయిదేళ్ళలో ఇరవై లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అప్పటి వరకు నెలకు రూ.3000 చొప్పున నిరుద్యోగభృతి కల్పిస్తానని కూడా హామీ ఇచ్చారు. ఈ ఏడాది కాలంలో ఆయన కల్పించిన ఉద్యోగాలు సున్నా. అలాగే నిరుద్యోగులకు ఇచ్చిన భృతి కూడా సున్నానే. దీనిని ప్రశ్నిస్తూ సోమవారం వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో యువతపోరు పేరుతో వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతున్నాం. పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో యువత పాల్గొని తమ ఆగ్రహాన్ని ఈ ప్రభుత్వానికి అర్థమయ్యేలా చేస్తుంది. ఉద్యోగాల కల్పనపై మాట మార్చిన సీఎం చంద్రబాబు నేడు నిరుద్యోగభృతిని స్కిల్ డెవలప్‌మెంట్‌కు లింక్ చేశామంటున్నారు. అలాగే మహిళలకు ఇచ్చిన హామీని పీ4కి లింక్ చేశాం కాబట్టి దానిని కూడా అమలు చేసేసినట్లేనని చంద్రబాబు అడ్డంగా మాట్లాడుతున్నారు.

యోగాంధ్రా పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టారు... యోగాతో అందరి ఆరోగ్యం బాగుండాలనే తనపతో కేంద్రం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చింది. ఏపీ ప్రభుత్వం దీనిని రూ.300 కోట్లు ఖర్చు చేసి ఒక భారీ ఈవెంట్ కింద నిర్వహించడం ద్వారా తమ ప్రచార యావను మరోసారి చాటుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలను, విద్యార్థులు, మహిళలను తీవ్రంగా ఇబ్బందుల పాలు చేశారు. ప్రతిసారీ ఇటువంటి ఈవెంట్ తరహా కార్యక్రమాలకు చంద్రబాబు ఎందుకు ఇష్టపడతారంటే, తీవ్రమైన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకేనని ఎవరికైనా అర్థమవుతుంది. గత ఏడాది కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు హామీల అమలుకు ఏ మేరకు చర్యలు తీసుకుంటోంది, ప్రజలకు ఏరకంగా మేలు చేసేందుకు కృషి చేస్తోందనే దానిపైన వారికి ఆసక్తి లేదు. ఇటువంటి పబ్లిసిటీ ఈవెంట్స్ నిర్వహించడం, గిన్నిస్‌బుక్‌లో ఎక్కామా, దానిని ఎలా ఫోకస్ చేసుకోవాలనే దానిపైనే చంద్రబాబు దృష్టి అంతా. ప్రజలను మోసం చేయడంలో ఆయన ఎప్పుడో గిన్నీస్ రికార్డ్స్‌ను సొంతం చేసుకున్నారు. ఆయన మీద ఉన్న అనేక కేసుల్లో స్టేలు తెచ్చుకుని, విచారణను అడ్డుకుంటున్నందుకు గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించారు. ఏడాది కాలంలో ఏకంగా రూ. 1.59 లక్ష కోట్లు అప్పులు చేసినందుకు చంద్రబాబుకు గిన్నీస్ రికార్డ్ ఇవ్వాలి. ఈ రాష్ట్రంలో సూపర్ సిక్స్ అమలును అటకెక్కించేశారు. ఏ ఒక్క పథకాన్నీ పూర్తిగా అమలు చేయకుండా మోసం చేస్తున్నారు. చివరికి తల్లికి వందనం పథకాన్ని కూడా ఇదే తరహాలో అరకొరగా అమలు చేసి, చేతులు దులిపేసుకున్నారు. అన్ని పథకాలను అమలుచేసేశాం, ఎవరైనా దీనిపై మాట్లాడితే వారి నాలుక మందం అంటూ చంద్రబాబు మండిపడుతున్నారు. యోగాంధ్ర సందర్భంగా తూర్పుకు తిరిగి దణ్ణం పెట్టాలని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇది హామీల కోసం అడుగుతున్న వారికి కూడా వర్తిస్తుంది.

- ఉత్తరాంధ్రకు ఏడాది కాలంగా ఏం చేశారు? ఉత్తరాంధ్రకు ఈ ఏడాది కాలంలో చంద్రబాబు చేసిన మేలు ఏమిటో చెప్పాలి. ప్రతిసారీ ఏదో ఒక ఈవెంట్‌కు విశాఖను కేంద్రంగా చేసుకుని, ఆర్భాటం చేయడం తప్ప. ఒకవైపు స్టీల్‌ప్లాంట్ పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ వైపు నడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోదు. కార్మికులు ఆందోళనలు చేస్తుంటే, పోలీసులతో వారిని బెదిరించారు. ప్లాంట్‌లోని కాంట్రాక్ట్ కార్మికులకు రూ.వేల కోట్లు బకాయిలు పెట్టారు. రాష్ట్రానికి సంబంధించి ప్రయోజనాలను పూర్తి విస్మరించడం వల్లే ప్రజలు ఏడాదిలోనే విసిగిపోయారు. అందుకే ప్రతిపక్ష నేత వైయస్ జగన్ పర్యటనలకు పెద్ద ఎత్తున అభిమానంతో మద్దతు పలుకుతున్నారు. దీనిని కూడా ఓర్వలేక ఆయన పర్యటనలను పూర్తిగా అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు.

జనసేన నాయకురాలు గొన్న రమాదేవిని పరామర్శించిన ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర - పెందుర్తి : ప్రమాదవశాత్తు కాలికి గాయమై విశాఖపట్నం క్యూ1 ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు గొన్న రమాదేవిని ఆ పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఆదివారం ఉదయం పరామర్శించారు. రమాదేవితో మాట్లాడి ప్రమాదాన్ని గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అలాగే వైద్యుత్ తో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట జనసేన సీనియర్ నాయకులు అయితే సింహాచల నాయుడు, బర్రెడ్డి అప్పారావు, కరణం నరసింహారావు, ఎమ్మార్ సుధాకర్, కరణం కనకారావు, బొబ్బరి రాజేష్ తదితరులు ఉన్నారు.